నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 21 ఫిబ్రవరి 2023



414 అభ్యర్థులు సెలక్షన్

మహబూబ్ నగర్ : పోలీస్ శాఖలోని కానిస్టేబుల్, ఎస్.ఐ. ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలలో 414 మంది అభ్యర్థులు సెలక్షన్ అయినట్లు పోలీస్ శాఖ వారు తెలిపారు. సోమవారం స్థానిక స్టేడియం గ్రౌండ్స్ లో ఉదయం 5.00 గంటల నుండి దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. పురుష అభ్యర్థులకు జరిగిన పరీక్షలలో నేటి రోజున 1218 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 1092 మంది హాజరయ్యారని తెలిపారు.వీరిలో 414 మంది అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తిచేసి తరువాతి పరీక్షకు అర్హత సాధించినట్లు వారు తెలిపారు.దేహదారుఢ్య పరీక్షకు సాఫీగా సాగేందుకుగాను ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్లు యోగేష్ గౌతమ్, జిల్లా ఎస్.పి. శ్రీ కే. నరసింహ, ప్రత్యేకంగా పర్యవేక్షించారన్నారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు డీపీఓ సిబ్బంది, ఇతర అధికారులు ఆయా ఈవెంట్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

నేడు పశువైద్య శిబిరం ప్రారంభం

నవ తెలంగాణ-గండీడ్

మండల పరిధిలోనివెన్నచెడ్ గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ మరియు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ పుల్లారెడ్డి తెలిపారు.కార్యక్రమంలో పశువులకు గర్భకోశ పరీక్షలు,చూడి పరీక్షలు,గేదెలకు,మేకలకు గొర్రెలకు,అవసరమైన మందులు,పరీక్షలు నిర్వహించబడతాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

విద్యుత్ కోత ?

- సమయపాలన లేకుండా విద్యుత్ కోతలు
- మూడు ఫేసుల సరఫరాలో తీవ్ర అంతరాయం
- 8 నుంచి 12 గంటలపాటే సరఫరా
- విద్యుత్ కోతలతో రైతుల ఆందోళన
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కనెక్షన్లు 2లక్షల 30 వేల 600



(ఫైల్ ఫోటో)

వ్యవసాయ రంగానికి విద్యుత్ కోతలు మొదలయ్యాయి.వేసవి ప్రారంభంలోనే కోతలు విధించడం పట్ల రబి సాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్ 24గంటల పాటు సరఫరా చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇందుకు విరుద్ధ పరిస్థితులు కనిపిస్తున్నాయి. పేరుకే ఉచిత విద్యుత్తు సరఫరాలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతుంది. వ్యవసాయానికి మూడు ఫేసుల విద్యుత్ సరఫరాలో నిరంతర అంతరాయాలు కలుగుతున్నాయి. దీంతో వ్యవసాయానికి సింగిల్ ఫేజ్ ద్వారానే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఈ కారణంగా మోటార్లు సక్రమంగా నడవక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగిల్ ఫేస్ ద్వారా వ్యవసాయ మోటార్లు టపాకాయల్లా పేలిపోతున్నాయి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో నాగర్ కర్నూల్ 1,25,600, వనపర్తి 26,వేలు, నారాయణపేట 32 వేల, మహబూబ్‌నగర్ 2,500,గద్వాల 4 500.జిల్లా కనెక్షన్లు అవుతున్నాయి. వ్యవసాయ రంగానికి 8 నుంచి 12 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో యాసంగిలో పంటలు వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి వేరుశనగ మొక్కజొన్న ఆముదం పంటలకు ఇప్పుడు సాగునీరు అందాల్సి ఉంది. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతుల అవస్థలు అంతా ఇంతా కాదు. కొన్నిచోట్ల రాత్రి వేళల్లో మరికొన్ని చోట్ల ఉదయం వేళల్లో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. మరికొన్ని చోట్ల రాత్రి పూట మాత్రమే త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నారు. నిరంతరం విద్యుత్ ఇవ్వకుండా కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలకు చెందిన రైతులకు మాత్రమే ఇబ్బంది కలుగుతున్నప్పటికీ రాబోయే రోజుల్లో ఎండలు ముదిరితే రైతులకు ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉండగా ప్రస్తుతం 18 యూనిట్లు మాత్రమే సరఫరా అవుతుంది. ఎండలు ముదిరినకొద్ది వినియోగం మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఇదే పరిస్థితి మునుముందు కొనసాగితే వరి వేసిన రైతులు ఎక్కువ ఇబ్బందులు పడే అవకాశాలున్నాయి. ప్రస్తుతం నాగర్ కర్నూల్ వనపర్తి గద్వాల జిల్లాల పరిధిలో ఆరుగంటల పాటు సింగిల్ ఫేజ్‌లో విద్యుత్ సరఫరా చేస్తూ మిగతా గంటల్లో త్రీఫేజ్ సరఫరా చేస్తున్నారు. సమయపాలన లేకపోవడంతో వరి, ఆరుతడి పంటలు వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక గద్వాల నారాయణపేట తదితర ప్రాంతాల్లో వ్యవసాయానికి రోజుకు 8గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతోంది. రిజర్వాయర్లు కెనాల ద్వారా నీళ్ల ఉన్నప్పటికీ విద్యుత్తు సరఫరా లేకపోవడం వల్ల యాసంగి పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు.అది కూడా ఉదయం వేళల్లో సమయపాలన లేకుండా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ సింగిల్, డబుల్ ఫేజ్‌ల్లో మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో బోర్‌మోటార్లు నడవడం లేదు. దీంతో యాసంగిలో నాట్లు వేస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు లోడ్‌లో హెచ్చుతగ్గులు ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్లు కొన్నిసార్లు ట్రిప్ అవుతున్నాయి. మోటార్లు కాలిపోతున్నాయి. ఇదిలా ఉంటే విద్యుత్ వినియోగం పెరగడం కోతలకు కారణమని అధికారులు చెబుతున్నారు. అయితే విద్యుత్ కొనుగోళ్లలో పగలు ఒక రేటు రాత్రి మరో రేటు ఉంటుందని, దీన్ని బ్యాలెన్స్ చేసేందుకు కొంత పగలు, కొంత రాత్రి విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్నారని తెలుస్తోంది. రైతులు మాత్రం పగటి వేళల్లోనే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు.

8 గంటలే...

మాకు 8 గంటలే విద్యుత్ సరఫరా అవుతుంది. 24 గంటలు అని చెబుతున్నా, ఆచరణలో అమలు కావడం లేదు. వచ్చే 8 గంటలు కూడా నిరంతరంగా రావడం లేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు.

శంకర్, బిజినపల్లి

24 గంటలు వట్టిమాటే..

ఇబ్రహీంపట్నం : వ్యవసాయానికి 24 గంటలు కరెంటు ఒట్టి మాటే.. రోజుకు 8 గంటలే సరఫరా అవుతోంది. అది ఓ రోజు పగలు వస్తే ఓ రోజు రాత్రి వస్తుంది. సమ యమంటూ లేదు. ఇచ్చే కరెంటు వరుసగా పగటి వేళలో ఇస్తే బాగుంటుంది. మున్ముందు వేసవి ఎండలు తీవ్రమైతే పంటల పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు.

12 గంటలే కరెంటు వస్తుంది

పదేళ్ల నుంచి 5 ఎకరాల్లో వరి సాగు చేస్తున్న. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్తుంది తప్పా, ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం 12 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతుంది. దీనివల్ల సాగు చేసిన పంటలకు నీరు పారడం లేదు.

భగవంతురావు, అనంతసాగర్, నాగర్ కర్నూల్ జిల్లా

ప్రజావాణిలో ఫిర్యాదులను పరిష్కరించండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా కొన్ని ఫిర్యాదులను మండల తహసిల్దారులు, ఎంపీడీవోలతో మాట్లాడుతూ సంబంధిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా అధికారుల ద్వారా పరిష్కారమయ్యే ఫిర్యాదులపై కూడా ఆయా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని ఫిర్యాదుదారు ఎదురుగానే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కాగ 50 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించాలి తెలిపారు. ఈ ఫిర్యాదులలో భూ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి కల్పనకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ ,ఆర్డీవో అనిల్ కుమార్, డీఆర్డిఓ యాదయ్య, జెడ్పిసిఈఓ జ్యోతి ,జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు .

కృష్ణ బ్రిడ్జి పై రాకపోకలు బంద్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ ఉమ్మడి జిల్లా నుండి రాయచూరు వెళ్లే కృష్ణ బ్రిడ్జి పై వాహనాల రాకపోకలు నాలుగు రోజులు బంద్ చేస్తున్నట్లు జోగులంబ డీఐజీ ఎస్ ఎల్ చవాన్ ఒక ప్రకటనలో తెలిపారు .హైదరాబాద్, నగర్ కర్నూల్, మహబూబ్ నగర్, వికారాబాద్ నుండి రాయచూరు వెళ్లే వాహనాలకు దారిమళ్లింపు చేయడం జరిగిందన్నారు. వికారాబాద్, రంగారెడ్డి, కల్వకుర్తి, మహబూబ్ నగర్ ఇతర ప్రాంతాల వాహనాలు అన్ని వయా భూత్పూర్ ఎర్రవల్లి చౌరస్తా గద్వాల్ కేటి దొడ్డి మీదుగా రైచూర్ కి పోవాలని తెలిపారు. కృష్ణానది బ్రిడ్జిపై మరమ్మతులు జరుగుతున్నందున ఈనెల 22 తేదీ నుండి 25వ తేదీ వరకు వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

జర్నలిస్టు సతీష్ చందర్‌ను అరెస్టు చేయడం అప్రజా స్వామికం

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రముఖ జర్నలిస్ట్ సతీష్ చందర్‌తోపాటు, జర్నలిజం కళాశాల కరస్పాండెంట్ గౌరీ మేడం, కవి జయరాజు ఇతర మేధావులను అప్రజా స్వామిక పద్ధతిలో అరెస్టు చేయడం సరైనది కాదని, వారిని వెంటనే వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం, మనుధర్మ శాస్త్రం గురించి వివరించడానికి ముఖ్య వక్తగా హాజరై భారత రాజ్యాంగం గురించి వివరించి మనుధర్మ శాస్త్రంలో ఉన్న మంచి చెడులను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనుధర్మ శాస్త్రం అవలంబింబించిన చెడులను చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ బాధ్యత భుజాన వేసుకున్న మేధావులను సరైంది కాదని వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డాక్టర్ బండి విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక పోలీసులను కోరారు.

కెఫ్టేరియన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒక సంవత్సరం పాటు కేఫ్టేరియాను నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల సంచాలకులు డాక్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేఫ్టేరియాను నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న వారు కాలేజీ డెవలప్మెంట్ సొసైటీ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మహబూబ్ నగర్ పేరిట 2000 /-రూపాయల దరఖాస్తు ఫీజును డీడీ రూపంలో చెల్లించి, పూర్తి చేసిన దరఖాస్తులను షీల్డ్ కవర్ లో ఉంచి ఈ నెల 25 న మధ్యాహ్నం 3 గంటలలోగా,ఎదిర లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల సంచాలకుల కార్యాలయంలో దాఖలు చేయాలని కోరారు. నిర్ణీత దరఖాస్తు ఫారాలను ప్రభుత్వ వైద్య కళాశాలలోని కార్యాలయ వేళలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు ,ఈ నెల 21 నుండి 25 వరకు పొందవచ్చు అని ఆయన వెల్లడించారు. సీల్డ్ కవర్లో వచ్చిన దరఖాస్తులన్నీఈ నెల 27 న పరిశీలించి కేఫ్టేరియాను కేటాయించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

ఘనంగా దుర్గాదేవి బోనాలు

తెలకపల్లి : మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో కొలువైన శ్రీ త్రిముఖ దుర్గాదేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉమాపతి ఆచార్యుల ఆధ్వర్యంలో సోడా శోపచార ప్రత్యేక పూజలు హెూమము నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తుమ్మోజు శ్రీనివాస్ ఆచారి, నిర్వాహకులు వెంకటాచారి శంకరయ్య భోగరాజు రాములు సరస్వతి పుష్పమ్మ రాధిక శ్రీదేవి గౌరమ్మ పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం : ఎంపీపీ



బల్మూరు : మండలంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు తీసుకోమని ఎంపీపీ వేలేపల్లి అరుణ అన్నారు. సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో విద్యుత్తు సరఫరా లో సమంత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బల్మూరు నరసాయపల్లి కొండారెడ్డిపల్లి సర్పంచులు శివశంకర్, దేశీయ నాయక్, పుష్పలత మాట్లాడుతూ .. విద్యుత్ అధికారులు గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో ఎలాంటి విద్యుత్తు సమస్య తీర్చడం లేదని విద్యుత్తు సరఫరా కూడా సక్రమంగా జరపడం లేదని అన్నారు. విద్యుత్ అంతరాయం సమయంలో సబ్ స్టేషన్ లో సంబంధిత అధికారులకు ఫోన్లు చేసిన స్పందించడం లేదని ఆరోపించారు. గ్రామాలలో అదనపు విద్యుత్ స్తంభాలు వైరు కావాలని ఎన్ని సమావేశాల్లో చెప్పినప్పటికీ సమకూర్చడం లేదని కొన్ని గ్రామాలలో విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదాలకు గురవుతున్నామని ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో దేవన్న తహసీల్దార్ కిస్య నాయక్ సింగిల్ ఉండ చైర్మన్ నరసయ్య యాదవ్ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు వైసిపి నారాయణ ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు ఉన్నారు.

మన్యంకొండలో ఉచిత సామూహిక వివాహాలు : మంత్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కొండ ల్లో ఉచిత సామూహిక వివాహాలు మే 7వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మంత్రి క్యాంప్ హౌస్ లో విలేకరులతో మాట్లాడినారు. ఈ ఏడాది మే 7వ, తేదీన మన్యంకొండలో శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు జరపనున్నట్లు వారు తెలిపారు. . ఒకేసారి సుమారు 100 పెళ్లిళ్లు నిర్వహించే స్థాయిలో మన్యంకొండలో కళ్యాణ మండపాన్ని సిద్ధం చేస్తున్నామని ఆయన వివరించారు. గతంలో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు చేయాలంటే ఎన్నో బాధలు పడాల్సి వచ్చేదని.. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా సీఎం కేసీఆర్ అండగా నిలిచారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గతంలో ఆడపిల్ల పడుతోందని తెలిస్తే గర్భంలోని చంపేసిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. పలు తండాల్లో ఆడపిల్లలనగానే వదిలించుకునే ప్రయత్నం కూడా జరిగేదన్నారు. ఆడబిడ్డలకు అండగా ఉండాలనే తలంపుతో శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర చారిటబుల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత సామూహిక వివాహాలకు ఏప్రిల్ 15వ తేదీ వరకు మన్యంకొండ ఈఓ కార్యాలయం లేదా తమ క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. గ్రామ కార్యదర్శి లేదా సర్పంచ్ ధ్రువీకరణ పత్రం ద్వారా మేజర్లు అయి ఉన్న జంటలు ఉచిత సామూహిక వివాహాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. పుస్తె మెట్టల నుంచి పట్టు వస్త్రాల వరకు అన్ని తామే సమకూరుస్తామని అన్నారు. సామూహిక వివాహాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. కొత్తజంట కళ్యాణ మండపానికి వస్తే చాలని అన్ని ఏర్పాట్లు తామే చేస్తామని, అవసరం అయితే కాళ్లు కడిగేందుకు కూడా తాము సిద్ధమేనని మంత్రి తెలిపారు. తొలి ఏడాది మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వారికి మాత్రమే అవకాశం లభిస్తుందని వచ్చే ఏడాది పరిధిని మరింత విస్తృతం చేస్తామన్నారు. భగవంతుని సన్నిధిలో పెద్ద ఎత్తున సామూహిక వివాహాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే మొట్ట పెద్ద రోప్‌వేను మన్యంకొండలో ఏర్పాటు చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పటికే 18 గదులలో కూడిన వసతి గృహ సముదా యాన్ని గుట్టపై ఏర్పాటు చేశామని, త్వరలో 20 గదులతో మరో వసతి గృహాన్ని నిర్మిస్తా మన్నారు. రూ. 15 కోట్లతో ప్రారంభించే కన్వెన్షన్ సెంటర్ కం బడ్జెట్ హెూటల్ మరియు రూప్ వే పనులు త్వరలో ప్రారంభమవుతా యన్నారు. రూ. 25 కోట్ల వ్యయంతో అన్నదాన సత్రం రూ. 5 కోట్లతో ప్రసాదం కౌంటర్లు నిర్మిస్తున్నామన్నారు. కృష్ణా నదిలో లభించిన శ్రీ వేంకటేశ్వరుని విగ్రహాన్ని కృష్ణా జలాలతో అభిషేకం చేసేలా గుట్టపైనే మిషన్ భగీరథ రిజర్వాయర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. మన్యంకొండ వద్ద ఉన్న చెరువుని సుందరీకరించి బోటింగ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. టెంపుల్ టూరిజానికి మన్యం కొండను చిరునామాగా మారుస్తున్నా మన్నారు. తీరితే తిరుపతి తీరకుంటే మన్యంకొండ అని ప్రజలు భావిస్తారని... అందుకే మన్యంకొండలో అద్భుతమైన అభివృద్ధి పనులు చేపడుతున్నా మన్నారు. దేశంలో అతిపెద్దదైన కెసిఆర్ అర్బన్ ఎకో పార్క్, శిల్పారామం, మినీ ట్యాంక్ బండ్, నక్లెస్ రోడ్డు తదితర పర్యాటక సొబగులు మహబూబ్ నగర్ ప్రత్యేకతను చాటుతున్నాయన్నారు. భవిష్యత్తులో మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, మన్యంకొండ దేవస్థాన కమిటీ సభ్యుడు ప్రమోద్ కుమార్, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్లు సుబ్బయ్య, వేణుగోపాల్ ,లోకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు మొక్కలను నాటాలి



- డాక్టర్ బంధం బాల్ నారాయణ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రతి విద్యార్థి విధిగా ఒక్కొక్క మొక్కను నాటి, దత్తత తీసుకొని మొక్కను సంరక్షించు కోవాలని కోరారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని వన వాసీ సేవా ప్రకల్ప బాలుర వసతి గృహంలో నిర్వహించిన హరిత హారంకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, మన చుట్టూ వుండే పరిసరాలపై అవగాకలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వన వాసీ సేవా ప్రకల్ప ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థు లు, కోట భాస్కర్, కేతేపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు సోమవారం రోజు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో అన్నాసాగర్ గ్రామం నుంచి కలెక్టరేట్ వరకు గ్రామపంచాయతీ కార్మికులు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు ఆరు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని గుర్తింపు కార్డులు ఈశ్వరం కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వడం లేదని 10 లక్షల తపాలా బీమా చేయలేదని ఆరోపించారు. వారాంతపు సెలవు ఇవ్వడం లేదని ,12 గంటలు పని చేసించుకుంటున్నారని, సబ్బులు నూనెలు బట్టలు పనిముట్లు సరఫరా చేయడం లేదన్నాను. గ్రామపంచాయతీ సిబ్బందికి దళిత బంధు వర్తింపచేయాలని సొంత స్థలాలు ఉన్న కార్మికులకు ఐదు లక్షల రూపాయలు సహాయం అందించాలని,జిల్లా జాయింట్ కలెక్టర్ సీతారామారావుకి, డీపీఓ వెంకటేశ్వర్లుకి, ఏవో శంకర్‌కి సీఐటీయూ జిల్లా నాయకులు నల్లవెల్లి కురుమూర్తి కిల్లే గోపాల్ వీ కురుమూర్తి బి చంద్రకాంత్ సత్తయ్య, గ్రామపంచాయతీ నాయకులు వెంకటేష్ గౌడ్, మైబు ,అరుణ చంద్రమ్మ, మన్నెమ్మ ,హనుమంతు, రవి సాగర్ ,పెంటయ్య ,నారాయణ, సత్యమ్మ ,వెంకటమ్మ ,వెంకటేష్, ఆంజనేయులు ,కృష్ణయ్య,రాజ్ కుమార్ మోష సల్మాన్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన స్పందించి సమస్యలపై చర్చించారు. జాయింట్ కలెక్టర్ సీతారామారావు మూడు నాలుగు రోజుల్లో యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని సమస్యలు చర్చించి పరిష్కరిస్తామని యూనియన్ నాయకులకు హామీలు ఇచ్చారు. తక్షణమే జీతాలు ఇప్పిస్తామని తమరి పరిధిలోని అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు జిల్లాలోని 14 మండలాల నుంచి సుమారు 120 గ్రామాల పైనుంచి 300 మంది గ్రామపంచాయతీ కార్మికులు పాదయాత్రలో పాల్గొన్నారు.

యూనియన్ డైరీ ఆవిష్కరణ



ధరూర్ : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ నీ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా డిఎమ్‌హెచ్ ఓ శశికళ, డిప్యూటీ డి ఎమ్‌హెచ్ ఓ సిద్ధప్ప జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,సలహాదారులు ఉస్సైన్, సాదిక్, జిల్లా. మాస్ మీడియా అధికారి మధుసూధన్ రెడ్డి, ప్రేమ్ సాగర్,రామకృష్ణ , ఏ ఓ తిరుమలేశు రెడ్డి, వరలక్ష్మి, గురుబసయ, నరేందర్, విజయ్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

వనపర్తి : ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని ఐ డీ ఓసీ సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జూమ్ మీటింగ్ ద్వారా కొన్ని ఫిర్యాదులను మండల తాహసీల్దారులు ఎంపీడీవోలతో మాట్లాడి సంబంధిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా అధికారుల ద్వారా పరిష్కారమయ్యే ఫిర్యాదులపై జిల్లా అధికారులను పిలిపించుకొని ఫిర్యాదుదారుడి ఎదురుగానే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సోమవారం 68 మంది ఫిర్యాదులను సమర్పించారన్నారు. రెవెన్యూ పోలీసు ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని వారంలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధి కారులు ఉదయం , సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరువేయాలని ఆదేశించారు సోమవారం జరిగిన ప్రజావాణిలో భూ సంబంధిత, వ్యక్తిగత సమస్యలపై ఎక్కువగా ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ వనపర్తి

8 మంగళవారం 21 ఫిబ్రవరి 2023

మద్యం దుకాణాల్లో చోరీ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని చెరువు కట్ట దగ్గరున్న శ్రీలక్ష్మి, భైరి మద్యం దుకాణాలలో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు ఆ షాప్ యజమానులు పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ వైన్ షాప్ వెనుక భాగం పైన ఉండే చిన్న కిటికీని ధ్వంసం చేసి కౌంటర్ లో ఉన్న డబ్బులు అపహరించినట్లు పేర్కొన్నారు. భైరి వైన్ షాపులో వెనుక భాగంలోని గోడలను రంధ్రం చేసి లోపలికి చొరబడి డబ్బులు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు.ఈవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా స్థానిక మహేష్ గౌడ్ అక్కడపరిశీలించి సీసీ కెమెరాలను పరిశీలించారు. సీసీ ఫుటేజి ప్రకారం 11: 20 గంటలకు చొరపడినట్లు పరిశీలనలో తేలింది. నిందితులు గతంలో రెక్కి నిర్వహించి దొంగతనం చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. సీసీఫుటేజ్ ఆధారంగా నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజావాణికి పద్నాలుగు ఫిర్యాదులు

వనపర్తి రూరల్ : ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి సోమవారం 14 ఫిర్యా దులు వచ్చాయి. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి స్వయంగా వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. 14 ఫిర్యాదులలో 10 భూ సంబంధిత, ఒకటి భార్యాభర్తల సంబంధించి, మూడు వరకట్నగొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



వనపర్తి రూరల్ : ఇటీవల మృతి చెందిన సాయుధర కానిస్టేబుల్ శ్రీనివాసులు సతీమణి కవితకు భద్రత పథకం కింద జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి రూ.20 లక్షల చెక్కు అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ భద్రతా పథకం ద్వారా పోలీసు కుటుంబాలలో కొత్త వెలుగులు నింపడమే కాకుండా వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందన్నారు.ప్రభుత్వం ద్వారా వారికి రావలసిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా అందించేలా కృషి చేస్తామన్నారు. పోలీసు కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ ఏవో తాజుద్దీన్ , సీనియర్ అసిస్టెంట్ అశోక్ శెట్టి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాత భవనాల కూల్చివేత



పెబ్బేరు : పట్టణ అభివృద్ధిలో భాగంగా మినీస్టేడియం నిర్మాణం కోసం శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీసాయి తెలిపారు. సోమవారం పట్టణ అభివృద్ధిలో భాగంగా నిరుపయోగంగా ఉన్న పాత భవనాలను తొలగింపు పనులను మున్సిపల్ చైర్పర్సన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణవాసుల ఆకాంక్ష మేరకు పట్టణంలో 10 ఎకరాల నిరుపయోగంగా ఉన్న ఓపెన్ స్థలాన్ని స్టేడియం నిర్మాణానికి అందిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి పెబ్బేరు పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కరిసాయి, పట్టణ వాసులు గోనెల సురేష్, కార్యకుల వెంకటేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం తగదు : ఏఐవైఎఫ్

వనపర్తి డెస్క్ : వాగు బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం తగదని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్ అన్నారు. సోమవారం అమరచింత మండలంలోని కొంకనివానిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. చిన్నచింతకుంట మండల కేంద్రానికి, గ్రామాలకు, పొలాలకు వెళ్లేందుకు వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ వాగును పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వాగు పై బ్రిడ్జి నిర్మించాలని బ్రిడ్జి కోసం శంకుస్థాపన కూడా చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత నెల రోజులలో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినప్పటికీ నెలలు గడుస్తున్నా ఈ వాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టలేదని వాపోయారు. గతంలో ఎండీఏ జ్యోతి, ఎఐ ధర్నాలు లు పరిశీలించిన ఈ వాగు ప్రవాహం ఆగిన వెంటనే వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్న ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని విమర్శించారు. ఎమ్మెల్యే హామీ మేరకు అధికారులు స్పందించి వెంటనే కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను ,రాజు, మధియప్ప, మహేష్, అంజి నరేష్ పాల్గొన్నారు.

ధరణిలో జరిగిన తప్పిదాలను సరిచేయాలి

వనపర్తి డెస్క్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణిలో జరిగిన అన్యాయాలను సరిదిద్దాలని జమియా మజీద్ కమిటీ నాయకులు ఎండీ కుతుబ్, తౌఫిక్ఉద్దీన్ కోరారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడు తూ ఈ సమస్యపై వనపర్తి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ధరణిలో పట్టా భూమిని వక్ఫ్ బోర్డ్ భూమిగా మార్చారని, పరిశీలించి తమకు న్యాయం చేయాలని వినతిలో పేర్కొన్నారు. 1991లో మాజీ ఎమ్మెల్యే డి. మురళీధర్ రెడ్డి నుంచి సర్వేనెంబర్ ఆరులో రెండెకరాల 15 గుంటల భూమిని కొనుగోలు చేసి మజీద్ అధ్యక్షులు హనీఫ్ఖాన్ పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకొని పట్టాదారు పాస్ బుక్ పొందామన్నారు. గత రెండు సంవత్సరాలుగా రైతుబంధు సైతం వస్తుందని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత పట్టా భూమిని రికార్డుల్లో వక్ఫ్బోర్డ్ భూమిగా మార్చారన్నారు. అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మజీద్కమిటీ సభ్యులు ఆలీ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

చిన్నంబావి : తెలంగాణ ప్రభుత్వం పాఠశాల స్థాయిలో 5 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తాహసీల్దార్ రూప్సింగ్ నాయక్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగ విద్యార్థులకు అవకాశం ఉందన్నారు. విద్యార్థుల సంబంధిత పాఠశాలలో స్టడీ (బోనఫైడ్) సర్టిఫికెట్, విద్యార్థి పేరు పై బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ ఫోటో , మీసేవ ద్వారా పొందిన కుల, ఆదాయ ధ్రువపత్రాలతో దగ్గర్లో ఉన్న మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆయా పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఫిబ్రవరి 25 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన కుల, ఆదాయ ధ్రువపత్రాలు తాహశీల్దారు ఎప్పటికప్పుడు త్వరగా పూర్తిచేసి గంటల వ్యవధిలో అందించడానికి ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని పేర్కొన్నారు.


నేడు ఆత్మకూరు కు కోదండరాం రాక

ఆత్మకూర్ : తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆత్మకూరు పట్టణానికి రానున్నారని టీజేఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎంఏ భాదర్షా తెలిపారు. విద్యుత్ కంపెనీ నిర్మాణ పనులను గత ఆరు నెలల నుంచి ప్రజలు ఉద్యమాలు చేస్తూ ఈ నెల 11 నుంచి పాదయాత్ర చేపట్టనున్నారని, మంగళవారం ఆత్మకూరు మండలకేంద్రంలో ముగింపు సభ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. సభ పట్టణంలోని బాలబ్రహ్మేశ్వర స్వామి దేవాలయం ముందర ఉండునని కంపెనీ వ్యతిరేక కమిటీ నాయకులు పేర్కొన్నారు.

మొరాయించిన రైల్వే గేట్లు..

ఆత్మకూర్ : ఆత్మకూరు వనపర్తి పోయే దారిలో మదనాపురం రైల్వే గేట్ వద్ద రైల్వే గేట్లు మొరాయించి కొద్దిసేపు ప్రజలకు ఇబ్బందిగా మారింది. సోమవారం మధ్యాహ్నం రైలు వెళ్లిన తర్వాత గేట్లు తీసే సమయంలో గేట్లు ఎత్తడానికి ప్రయత్నించినప్పటికీ గేట్ పైకి లేవలేదు. దీంతో గేట్మెన్ స్వయంగా గేట్ దగ్గరకొచ్చి ఒక్కొక్క గేటును ఒక్కసారి తీశారు. గేట్లు మొరాయించడంతో కొద్దిసేపు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

ప్రజా పోరాటాల్లో .. వేగుచుక్కా 'నరసింహ్మా'



వీపనగండ్ల : భూస్వాముల వ్యతిరేకంగా భూ పోరాటంలో పెరిగిన ఎర్ర జెండా అది 1991 ఫిబ్రవరి 22వ రోజు పొద్దుపోయిన సమయం రాత్రి 7 గంటల ప్రాంతంలో నరసింహ్మ ఇంటి వెలుపల పెద్ద బాంబు శబ్దం. మొత్తం ఉలిక్కిపడ్డారు. అంతలోనే నరసింహ మనమధ్యలో లేడనే మరణ వార్త. ఒక్కసారిగా గ్రామం మొత్తం ఒక్క సారిగా ఉలిక్కిపడి భోరున విలపించిన సంఘ టన. పీపుల్స్ వార్ చేతిలో హతమైన నరసింహ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకుంటూ కొన్ని జ్ఞాపకాలు.. నరసింహ సొంత గ్రామం వీపనగండ్ల. వామపక్ష ఉద్యమాలకు పురుడు పోసుకున్న మండలం. 1979లో భూస్వాముల ఆగడాలకు ఎదురొడ్డి తూటాకు బలై ఎర్రజెండా అవతరించింది. అంతకన్నా ముందు కొన్ని అంశాలను మనం పరిశీలన చేసుకుందాం... కొల్లాపూర్ నియోజక వర్గంలో సీపీఎం పార్టీ ప్రాబల్యం పెద్దగా లేకపోవడం. ఆక్రమంలో ప్రజా ఉద్య మాలు, పోరాటాల్లో నిమగ్నమైన పరిస్థితి లేదు. అయితే తుంకుంటలో భూస్వాములైన రెడ్డి పెదలను దోపిడీకి గురి చేస్తూ ఆరాచకాలు సృష్టిస్తుండటే.. ఆ సందర్భంలోనే తూకుంటలో భూపాల్ రెడ్డి నాయకత్వంలో మరో కొందరి ఆధ్వర్యంలో భూమి కోసం అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటాలు, రెండు గ్లాసుల విధానానికి వ్యతిరేకంగా తదితర సమస్యలపై అణగారిన వర్గాలకు అండగా పేదల వైపు మళ్లించిన ఘన చరిత్ర ఈ ప్రాంతంలో ఉన్నది. అయితే తూంకుంట గ్రామానికి చెందిన హరిజన ఈశన్నకు అప్పట్లో ప్రభుత్వం ఎకరంనర భూమిని ఇవ్వగా కొందరు భూస్వాములు దాన్ని ఆక్రమించుకొని ఆయన పొలంలోకి రానివ్వకుండా అడ్డుకున్న సందర్భంలో ఆ భూమిలో వేసిన వరి పంటను అక్కడ ఉండే ప్రజలు రాత్రికి రాత్రి కోసుకొని ఆ పంటను ఈశన్న ఇంటిలో వేసి అంకితం పేదలు పంచుకొని 1982 ప్రాంతంలో ఎర్రజెండాను గ్రామంలో ఎగురవేశారు . ఆ రోజు జరిగిన సంఘటన స్ఫూర్తితోనే బొల్లారం, సగినేనిపల్లి, వీపనగండ్ల, గోవర్ధనగిరి ,కల్వరాల్, పుల్గర్ చర్ల , కేతుపల్లి, రేమద్దుల , తెల్లరాళ్లపల్లి తదితర గ్రామాల్లో పెద్ద ఎత్తున భూ పోరాటాలు జరిగాయి. పోరాటాల ఫలితంగా ఎస్ఎఫ్ ఐలో అనేకమంది విద్యార్థులు సభ్యత్వాలు పొంది పోరాటాలు నిర్వహించే కేంద్రంగా వీపనగండ్ల నిలిచింది. ఈ క్రమం లో 1987–88 ప్రాంతంలో తీవ్ర కరువు ఆ క్రమంలో విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తున్న నరసింహ, వేటూరి కురుమయ్య, ఎస్ బాలస్వామి తదితరులు మేనేజ్మెంట్ విద్యార్థులతో రూ.60లు ఫీజు వసూలు చేయాలని నిర్ణయించు కున్నది. దానికి విద్యార్థులు రూ. 60ల కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని అప్పట్లో పెద్ద పోరాటం చేశారు.యాజమాన్యం దిగి వచ్చి విద్యార్థుల తో ఫీజులు కట్టించుకు కోవడం బందుచేశారు. దీంతో నర సింహ ఉద్యమ పాత్ర ప్రారంభమైంది. అనంతరం పెబ్బేర్లో జూనియర్ కాలేజీలో చదువుతున్న క్రమంలో పోతిరెడ్డి, ఏబీవీపీ విద్యార్థులు చేస్తున్న ఆరాచ కాలకు వ్యతిరేకంగా కాశాలలో ఎస్ఎఫ్ఐ జెండా ఎగురవేసి అప్పట్లో జరిగిన కళాశాల ఎన్నికల్లో కమిటీ మొత్తం ఎస్ఎఫ్ఐ ప్యానెల్ గెలిచేవిధంగా కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. అంతేకాక కరువు సందర్భంలో సీపీఎం నిర్వహించిన అంబలి కేంద్రాల ఏర్పాటులో తనవంతు పాత్ర ముందుండి నిర్వహి చేవారు. పెబ్బేర్లో ఇంటర్ పాస్ తర్వాత కర్నూల్ లో డిగ్రీ చదువుల కు కొనసా గించడానికి వెళ్లాడు. ఆ క్రమంలో 1989లో ప్రాంతంలో అప్పుడున్న ప్రభుత్వం నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి కలవడానికి ఆకాశాలు కల్పించడంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నక్సలైట్ల ప్రాబల్యం దినదినంగా పెరుగుతూ వస్తుంది. కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీప నగండ్ల వామపక్ష ఉద్యమానికి సీపీఎం పార్టీ పట్టుగొమ్మగా ఉన్న ఈ ప్రాంతంలో అప్పటికే సీపీఎం పార్టీపై భూస్వాముల ఆగడాలుఎక్కువైన సందర్భంలో నక్సలైట్లను ఆశ్రయించారు. సీపీఎంను ఎలాగైనా దెబ్బ కొట్టాలనే ఉద్దేశ తో నక్సలైట్ నాయకుల కార్యకర్తలపై కన్ను వేసి ఉంచా రు. చురుకైన కార్యకర్తగా పనిచేసిన నరసింహ్మాను ఎలాగైనా దెబ్బ కొట్టాలని నక్సలైట్లు భావించారు. అందులో భాగంగా 1991 ఫిబ్రవరి నెలలో నరసింహ చిన్న చెల్లెలు పెళ్లి చేయడం కోసం కర్నూల్ నుంచి గ్రామానికి రావడంతో దీన్ని అదునుగా భావించిన నక్సలైట్ గుండాలు ఫిబ్రవరి 22న రాత్రి ఏడు గంటల సమయంలో బాంబులతో దాడి నరసింహ తల వెనుక భాగంలో పడడంతో ఇంటి వెనక భాగంలో కుప్పకూలి నరసింహ మృతి చెందాడు. వీపనగండ్లలో మంగళవారం ఆయన 32 వ వర్ధంతి సందర్భంగా జరిగిన సభ నిర్వహిస్తోంద న్నారు. సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న సందర్భంగా రాష్ట్ర నలుమూ లల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వర్ధంతి సభను జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : డీజీపీ



వనపర్తి రూరల్ : నేరాలను అదుపు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర డీజీపీ అంజని కుమార్ అన్నారు. సోమవారం డీజీపీ కార్యాలయం నుంచి పోలీసు ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెర సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరాలను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు పెండింగులో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసుల పరిష్కారానికి చూపిస్తున్న చొరవ నేరాలు పాల్పడిన నేరస్తులను కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలు జిల్లా ఎస్పీ డీజీపీకి తెలియజేశారు. పెండింగ్లో ఉన్న కేసులను తగ్గించడం కోసం తీసుకున్న చర్యలను అభినందించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా సేవలు దిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గిందేలా చర్యలు తీసుకోవాలని పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేకుండా పనిచేయాలని అన్నారు. నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సీసీటీవీ వల్ల భద్రత ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో సీసీ కెమెరాల ఏర్పాటు ను మరింత ప్రోత్సహించేవిధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.మహిళల భద్రతకు భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా న్యాయమైన సత్వర సేవలు అందించాలన్నారు. ఫోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు వివరణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. అన్ని ప్రాంతా లలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సంబంధిత అధికారులను డీజీపీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ , డీఎస్పీ ఆనందరెడ్డి , కమ్యూనికేషన్ ఎస్సై కానిస్టేబుల్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధంతి సభను జయప్రదం చేయండి



వీపనగండ్ల : మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న కామ్రేడ్ నరసింహ 32వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్రెడ్డి కోరారు. సోమవారం మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ కామ్రేడ్ నరసింహ నరహంతక నక్సలైట్ల బాంబులతో దాడి చేసి చంపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కామ్రేడ్ నరసింహ విద్యార్థి దశ నుంచి చురుకుగా పాల్గొంటూ అంబలి కేంద్రాల్లో భూ పోరాట కార్యక్రమాల్లో సీపీఎం పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ హాజరు కానున్నట్లు తెలిపారు. మండలంలోని సీపీఎం కార్యకర్తలు, ప్రజా సంఘాలు, మేధా వులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో మండల కమిటీ సభ్యులు ఆశన్న మురళి సేనాన్ వెంకటయ్య , ఈశ్వర్ , వెంకటేశ్వర్ గౌడ్ లక్ష్మణ్, ఆది తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆశయాలను కొనసాగించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల్యానాయక్



పానగల్ : సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యా నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో మహరాజ్ 284 జయంతి సందర్భంగా నిర్వహించారు అనంతరం జరిగిన సభలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజ్జలకిచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అంతకుముందు గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులను ధరించి ఆట పాటలతో నృత్యాలు చేశారు. గిరిజన ఆచారాల ప్రకారం సేవాలాల్ జయంతిని నిర్వహించారు. గిరిజన నృత్యాలు ఆట,పాటలు సంప్రదాయాలు, వేషధారణతో ర్యాలీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ, ఉపసర్పంచ్ బుజ్జమ్మ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సోమనాథ్ , కార్యదర్శి నర్సింహ , గిరిజన సంఘం నాయకులు సోమ్లా , భాస్కర్ నాయక్ , రవి నాయక్ , మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల పంపిణీ



ఆత్మకూర్ : వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం నెల్వలాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి సీ. రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాలో తాపీ మేస్త్రీ, సెంట్రింగ్ మేస్త్రీ, వారి చేతికింద పనిచేసే కార్మికులు అనేకమంది ఈ జిల్లాలో ఉన్నారన్నారు. వీరు సంక్షేమ బోర్డు ద్వారా అందించే పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. లేబర్ అధికారులు కూడా నిజమైన లబ్ధిదారులను గుర్తించివారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న సంక్షేమ పథకాల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బి. గణేష్, మాసన్నమల్లేష్, శ్రీశైలం,బుచ్చన్న, అంజనేయులు , నరేష్ , శంకర్, రామ చంద్రయ్య, అలివేలమ్మ పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి : బొబ్బిలి నిక్సన్




పెద్దమందడి : భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్లో ఉన్న నష్టపరిహారం నిధులను విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ కోరారు. సోమవారం పెద్దమందడి మండలకేంద్రంలో నిర్మా ణరంగ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఆ సెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిన మెటర్నటీకు కార్మిక నిర్మాణ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణానికి రూ. 10లక్షలు పెంచాలన్నారు. సహజ మరణానికి అంచనిస్తున్న లక్షను ఐదు లక్షలకు పెంచాలన్నారు. దహన సంస్కరణల ఖర్చు, ప్రసూతి వివాహ కానుకలను లక్షకు పెంచాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని ఖాళీగా ఉన్న ఏసీఎల్ఓసీల్ జూనియర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2009 నుంచి నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు యుద్ధ ప్రాతిపదిక రెన్యూవల్ చేయాలన్నారు. 1979 వలస కార్మికుల చట్టాన్ని 1996 నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రమేష్, అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి కొత్త రామకృష్ణ కోశాధికారి బోయ కురుమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

వనపర్తి రూరల్ : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2023 24 విద్యా సంవత్సరానికి గాను ఆశ్రమ ఉన్నత పాఠశాల బోయిన్పల్లిలో నీటి పోటీ అకాడమీ ప్రారంభించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాస్ తెలిపారు. నీటి పోటీలో భాగంగా కాయకింగ్, కెనోయింగ్, సెయిలింగ్ తదితర నీటి పోటీలలో గిరిజన బాలబాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో 5 తరగతిలో ప్రవేశానికి గాను విద్యార్థి, విద్యార్థినుల ఎత్తు, బరువు స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్ మెడిసిన్ బాల్ త్రో, 30 మీటర్ల ఫ్లయింగ్ స్పోర్ట్స్, ఫ్లెక్సిబిలిటీ, 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు వివరించారు. 5వ తరగతిలో ఇంగ్లీష్ మీడియంలో 10 మంది బాలికలు10మంది బాలు రకు ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలలో ప్రవేశాన్ని బిడీవీపీ మైదాన ప్రాంత జిల్లాలకు సంబంధించిన బాలబాలికలు అర్హులని వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో శిక్షణ పొందు బాలబాలికలకు ప్రత్యేకమైన ఆహారం,వసతి , స్పోర్ట్స్ దుస్తులు, మూ స్, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలి పారు. ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు నాలుగో తరగతి ఉత్తీర్ణత వరుసగా తరగతి చదువుతున్న బాలబాలికలు ఒండు పాస్పోర్టు సైజు ఫోటోలు, బోనఫైడ్ , ఆధార్ కార్డు ,జిరాక్స్లతో ఈ నెల16 నుంచి 23 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం కలెక్టరేట్ఆఫీస్లో నెంబర్ 118లో నిర్దేశిత సమయంలో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. మిగతా వివరాలకు 830 9183353 సంప్రది చాలని కోరారు.

తప్పుడు ధ్రువపత్రాలు పొందేవారిపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజేష్ మాదిగ



వనపర్తి రూరల్ : తప్పుడు కుల ధ్రువపత్రాలు పొందేవారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజేష్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తప్పుడు కుల ధ్రువపత్రాలు పొందేవారిపై చర్యలు చేపట్టాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన వీరన్నపేట ఎస్సీ సర్టిఫికెట్ పొందడానికి ప్రయత్నం చేశారని, ఇందుకు సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దాదాపుగా రెండునెలలు గడుస్తున్న నిందితులను అరెస్టు చేయడంలో సంబంధిత అధికారులు పోలీసు శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కిందిస్థాయి అధికారులకు సూచించిన క్షేత్రస్థాయిలో వారు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేసిన నిందితులను వెనకేసుకువస్తున్నట్లు ఉందని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు అక్కడక్కడ జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ శాఖ ఈ కేసును చెట్ట పరిధిలోకి తీసుకొచ్చి నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు సిరిగిరి మన్యం, బీడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు ముష్కారి పురుషోత్తం , కొమ్ము వెంకటేశ్వర్లు, ఆర్యుల రమేష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు భూములను పరిరక్షించాలని వినతి

గత కొన్నేళ్లుగా వనపర్తి పట్టణంలో గ్రామకంఠాలు, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్యాదవ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, జానంపేటరాములు , పొట్టిగిరి గోపాలకృష్ణ నాయుడు , రమేష్ పాల్గొన్నారు.

తాహసీల్దార్కు వినతి

ఆత్మకూర్ : గ్రామపంచాయతీకి సంబంధించిన డబ్బులు బొక్కరా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని పిన్నంచర్ల గ్రామానికి చెందిన ఇద్దరు వార్డు మెంబర్లు తాహశీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిన్నంచర్ల గ్రామపంచాయతీ 6, 7వార్డుల సభ్యులు తమ గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఒక సంస్థ నుంచి వచ్చిందన్నారు. ఈ ప్లాంట్ కు సంబంధించి గ్రామ పంచాయతీ వార్డు అయిన రేణుక భర్త ఆటో నత్యాన్నకు అప్పగించారు. ప్లాంట్ నుంచి వచ్చేటువంటి నెలకు రూ. 3000లు చొప్పున గ్రామ పంచాయతీ ఖాతాలో జమచేయాలని చెప్పినట్లు పేర్కొన్నారు. దాదాపు 30 నెలలకు గాను దా దాపు రూ. 90వేలు వారు చెల్లించాలని ఆరోపించారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా అప్పుడు మాట్లాడినప్పటి నుంచి ఇప్పటివరకు డబ్బులు ఇవ్వడం లేదని తెలిపారు. ఇటీ గ్రామ పంచాయతీ డబ్బులు వాడుకున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు చేపట్టి డబ్బులు రికవరీ చేసి గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు శంకరమ్మ, ఏ ప్రసాద్, గ్రామస్తులు రాజర్, వెంకటయ్య, సత్యం, రాములు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సోమవారం తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ డైరీ ని డీఎంహెచ్ఓ రవిశంకర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ డైరీలో మాతాశిశు సంరక్షణ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, అంటువ్యాధులు, అసంక్రమిత వ్యాధులు తదితర అంశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆఫ్తే శ్రీనివాసులు , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ లక్ష్మి , డాక్టర్ సాయినాథ్ మాస్ మీడియా అధికారి చంద్రమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ మధు, బాలస్వామి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కెమికల్ ఫ్యాక్టరీలు పెట్టడం దుర్మార్గం

ఆత్మకూర్ : నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు గ్రామశివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీ వ్యతిరేకంగా గత కొన్ని రోజులుగా బాధిత గ్రామాల ప్రజలు చేపట్టిన పాదయాత్ర సోమవారం మద్దూర్ నుంచి ప్రారంభమై కురుమూర్తి ,అమ్మాపూర్, దుప్పల్లి , కొత్తపల్లి, మీదుగా మదనాపురం మండల కేంద్రానికి చేరుకుంది. పాదయాత్ర బృందానికి హైదరాబాద్సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీధర్రావు, జీ.వీ. జోసెఫ్, జీ విజయ్, తదితరులు పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. జనాలు ఉండే ప్రదేశంలో కెమికల్ ఫ్యాక్టరీలు పెట్టడం దుర్మార్గం అని అన్నారు. చిత్తనూర్ ఇథనాల్ ఫూర్ ,రాంపూర్,ఆతనిల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బండారి లక్ష్మయ్య, బండారి సంపత్, వక్కర్, నాగరాజు, మహేదేవ్ ,గోవింద, వెంకటయ్య, మురళి ,నరేందర్ రెడ్డి, మధు ,రామచంద్రయ్య బండారిమల్లేష్ ,వెంకటేశ్వర్లమ్మ సత్యమ్మ పాల్గొన్నారు.



వాహనాలపై ప్రత్యేక నిఘా

• రవాణా శాఖ అధికారి ఎర్ర స్వామి

నవతెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ అధికారి ఎర్ర స్వామి పత్రికా ప్రకటన తెలియజేస్తూ ప్రతి యేక తనిఖీలు చేస్తున్నామని రవాణా శాఖ అధికారి ఎర్ర స్వామి అన్నారు. గత 2 రోజులలో 30భారీవాహ నాలను తనిఖీ చేసి సీజ్ చేశామన్నారు. సుమారు ఐదు లక్షల ఫైన్ విధించాం. కాబట్టి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి అన్ని రవాణా మరియు ఈతర వాహనాలు సకాలంలో టాక్స్ ,ఫిట్నెస్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, అన్ని చెల్లించి వాహనాలు నడప గలరని పెర్కొన్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా రోడ్ల పైన తిరుగుతే వాహనాలను సీజ చేస్తామని హెచ్చరించారు.

'బహుజన ' ధూమ్ ధాం



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ అసెంబ్లీలో నూటికి 93శాతంగా ఉన్న బహుజనులు ఎమ్మెల్యే అవ్వడమే లక్ష్యంగా గ్రామగ్రామాన బహుజన ధూమ్ ధాం కార్యక్రమాలు చేశామని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్, బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్, బికెవి జిల్లా అధ్యక్షులు గుడిపల్లి శ్రీకాంత్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మరియు ఆయా గ్రామాల బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

దైవ భక్తితోనే మానసిక ప్రశాంతత..



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రపంచ మానవాళికి దైవభక్తితోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని గ్రామ పెద్దలు చిత్తనూరు కుటుంబ సభ్యులు ఈశ్వరయ్య, శంకరయ్య, ప్రకాష్, పరమేష్, సర్పంచ్ అనితనాగోజీలు అన్నారు. సోమవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపెట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ హరిహర జ్ఞాన క్షేత్ర దేవాలయం వచ్చే నెల అనగా మార్చి 9 నుండి 13 వరకు దేవాలయ ప్రారంభ కార్యక్రమాలు మరియు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నూతన ఆలయ ప్రాంగణంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో విడుదల చేశారు. కార్యక్రమంలో చిత్తనూరు కుటుంబ సభ్యులు ఈశ్వరయ్య, శంకరయ్య, ప్రకాష్, పరమేష్, సర్పంచ్ అనితనాగోజి, ఉప సర్పంచ్ బుచ్చమ్మ పాపయ్య, వార్డ్ సభ్యులు సిద్దు, అజార్, దేవాలయ మాజీ చైర్మెన్ నర్సిరెడ్డి నాయకులు రవీందర్, అంజయ్య గౌడ్, సాయిరెడ్డి, అశోక్ రెడ్డి, జహీర్, అనిల్, ముచర్ల వెంకటేష్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 22న అచ్చంపేటలో ఆర్థో వర్క్‌షాప్

• వికలాంగులకు కృత్రిమ పరికరాల అందజేత

• ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఫిబ్రవరి 22 బుధవారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించే ఆర్థో వర్క్‌షాప్‌ను వికలాంగులు సద్వినియోగపరచుకోవాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, గ్రూప్ ఆర్గనైజర్ ఎం. రాము సోమవారం కోరారు. ఫిబ్రవరి 22 బుధవారం అచ్చంపేట లోని ఆర్‌డిటి ఫీల్డ్ కార్యాలయం నందు ఆర్‌డిటి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఇట్టి వర్క్‌షాప్‌లో శారీరక దివ్యాంగులకు చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, ప్లాస్టిక్ కాళ్ళు-చేతులు, మొదలగు కృత్రిమ పరికరాలు ఇస్తామని తెలిపారు. పరికరాలకు చందా రూపంలో కొంత డబ్బులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. అచ్చంపేట తాలూకా పరిధిలోని శారీరక దివ్యాంగ సోదరు లందరు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఏదైనా సమాచారానికి 9666426269, 8985618534 ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

టీయూడబ్ల్యూజే-హెచ్ 143 జిల్లా కార్యవర్గం ఎన్నిక

• అధ్యక్షుడిగా చంద్రశేఖర్ రావు, కార్యదర్శిగా రాజేష్ గౌడ్

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్-హెచ్ 143, టీఈఎంజేయూ జిల్లా కార్యవర్గాన్ని సోమవారం రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. టీయూజెహెచ్143 జిల్లా అధ్యక్షుడిగా టీవీ 5 జర్నలిస్ట్ ఎం చంద్రశేఖర రావు, జిల్లా కార్యదర్శిగా సాక్షి ఆర్సీ ఇంచార్జ్ రాజేష్ గౌడ్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా టీఈఎంజేయూ జిల్లా అధ్యక్షుడిగా ఖానాపురం ప్రదీప్ కుమార్ టీవీ9 ను నియమించగా కార్యదర్శిగా కొల్లాపూర్ కు చెందిన టీఈఎంజేయూ సత్యంను నియమించారు.అదే విధంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా అచ్చంపేట సాక్షి రిపోర్టర్ శ్రీను,జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖర చారి లను నియమించారు. మాపై నమ్మకముతో మాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ , జాతీయ కార్యవర్గ సభ్యులు జెమిని సురేష్ కు,, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు నాయక్, దినకర్ రావు టీయూడబ్ల్యుజెహెచ్143 జాతీయ నాయకులు అచ్చంపేట కు చెందిన ఎండి,రావుఫ్, ఉమాశంకర్,దినకర్ రావు,అహ్మదుల్లా ఖాన్ తో పాటు నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రింట్,ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆముదం పంటపై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని ఆవంచ గ్రామంలో యాసంగిలో ఆముదంలో పంటలో చేపట్టాల్సిన మెలకువల పై బుధవారం సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ సోమవారం తెలిపారు. గ్రామంలో రైతు వెంకటయ్య వేసిన యాసంగి ఆముదం పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఉదయం 10 గంటల వరకు హాజరుకావాలని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డైరెక్టర్, ఆర్ ఏఆర్ఎస్ పాలెం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు పాల్గొంటారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యాసంగి ఆముదంలో చేపట్టాల్సిన మెలకువలు, యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు వివరించారని తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవ తెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ బీ(60) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ యూవనేత చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. ఆయన స్పందించి మృతికి సంతాపం తెలిపి, 5 వేల ఆర్థిక సాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, ఉప సర్పంచ్ నిలమ్మ, కో ఆప్షన్ అజిమోద్దీన్, వార్డుసభ్యులు మంచాల జ్యోతి, నరిగే నర్సింహులు, బోయరాజు, యువసేన నాయకులు మంచాల మల్లేష్, శాంతయ్య, ఉపాధ్యక్షులు అజీమ్, గ్రామ యువత అధ్యక్షులు బోయ రాజు, యువత ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, కుమ్మరి రాజు, మంచాల శంకర్, మైను, సురేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి 25వేల 116 విరాళం

• ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



శ్రీశైలం ఉత్తర ముఖద్వారంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాంలో జరుగుతున్న నిత్య అన్నదానానికి భక్తులు 25వేల 116 రూపాయలు విరాళమిచ్చారని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ సోమవారం తెలిపారు. హైదరాబాద్ వాస్తవ్యులు రాజుల దేవి ధర్మపత్ని అనురాధ మరియు వారి కుమార్తె నవ్య సోమవారం ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకొని స్వామి వారి సేవలలో పాల్గొన్నారు. దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని, భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారని ఎలాంటి ఇబ్బంది లేకుండా రూముల సౌకర్యం పార్కింగ్ షెడ్ సీసీ కెమెరాలు ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా ఉందన్నారు. అభివృద్ధి చేశారని అభివృద్ధిలో భాగంగా ప్రతిరోజు 500 నుంచి 1000 మంది భోజనం చేస్తున్నందున మా వంతు సహాయంగా నిత్య అన్నదానానికి ఇట్టి విరాళాని స్వచ్చందంగా ముందుకు రావడం చాలా సంతోషకరమన్నారు. వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఉమామహేశ్వర దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేటలో 15 ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం...?

• నిధులు సొంత ఖాతాలోకి మళ్ళించారని ఆరోపణలు



నవతెలంగాణ- అచ్చంపేట

అచ్చంపేట మండలంలోని 38 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గిరిజన తండాలు, ఏజెన్సీ పంచాయతీ లలో చదువురాని వారు,సర్పంచులు గా కొనసాగుతున్నారు. కొన్ని గ్రామాలలో వృద్దులు సర్పంచులుగా ఉన్నారు. ఈ గ్రామపంచాయతీలో వారి కుమారులు,ఇతర బందువులు పాలన విధానం ,ఇతర పంచాయతీ పనులు పర్యవేక్షణ చేస్తున్నారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 15 ఆర్థిక సంఘం నిధులు జనాభా ప్రతిపాదికన నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధుల కోసం ప్రత్యేకంగా గ్రామపంచాయతీలు జీరో ఖాతాలు ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి సర్పంచులకు సంబంధించిన డిజిటల్ కీలు (సంతకాలు) సంబంధించిన పెన్ డ్రైవ్ లు కంప్యూటర్ ఆపరేటర్ దగ్గర ఉంటున్నాయని తెలుస్తుంది. దీని ఆసరాగా చేసుకున్నా అధికారులు, ఓ ప్రజాప్రతినిధి కంప్యూటర్ ఆపరేటర్ సహాయంతొ నిధులు సొంత ఖాతాలోకి మళ్ళించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి...!

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించిన 15 ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం అయినట్లు వివిధ గ్రామపంచాయతీలలొ ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది.

15వ ఆర్థిక సంఘం కింద ఏఏ గ్రామ పంచాయతీకి ఎన్ని నిధులు వచ్చాయి...! ఏఏ అభివృద్ధి పనులకు ఏన్ని నిధులు ఖర్చు చేశారనే విషయాలను ఆయా గ్రామపంచాయతీ లోని నోటీసు బోర్డులో ఉంచాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.. కొల్లాపూర్ ఎంపీడీవో ఆఫీస్ లో 20 లక్షలు కంప్యూటర్ ఆపరేటర్ తన సొంత ఖాతాలోకి దారి మన్నించుకున్నారు. అదేవిధంగా పెంట్లవెల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో 15 ఆర్థిక సంఘం నిధులు కంప్యూటర్ అపరేటర్ నాలుగు లక్షల 71 వేల రూపాయలు వ్యక్తగతంగా డ్రా చేసుకున్నట్లు తెలుస్తుంది..

విచారణ చేస్తున్నాం.

కొల్లాపూర్ మండలపరిషత్ కార్యాలయంలో 15 ఆర్థిక సంఘం నిధులు కంప్యూటర్ ఆపరేటర్ వ్యక్తిగత ఖాతాలోకి మళ్ళించారని మాదృష్టికి వచ్చింది. విచారణ చేస్తున్నాం. ముగ్గురు కంప్యూటర్ అపరెటర్ల ను తొలగించారు. నిధులు రికవరీ చేస్తామన్నారు అదేవిధంగా అచ్చంపేటలో కూడా 15 ఆర్థిక సంఘం నిధుల పై విచారణ చేస్తాం..దుర్వినియోగం అయినట్లు గుర్తిస్తే....వెంటనే రికవరి చేస్తామని, సంబంధించిన బాద్యుల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి: కలెక్టర్

నవతెలంగాణ - కందనూలు



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 37 ఫిర్యాదులను కలెక్టర్ ఉదయ్ కుమార్ స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై ధరణిలో నమోదు చేసుకున్న సమస్యల పరిష్కారంకై వచ్చిన 110కి పైగా దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే దరఖాస్తుదారుని ముందరే కంప్యూటర్లో నేరుగా పరిష్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఆర్డిఏ పీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి సోమవారం 02 మంది ఫిర్యాదు దారులు వచ్చాయని జిల్లా ఎస్పీ కె మనోహర్ అన్నారు. స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ అధికారులకు ఆదేశించారు.

మానసిక ఒత్తిడి నివారణపై అవగాహన

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించడంపై అవగాహనా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్, జిల్లా విద్యా అధికారి గోవింద రాజులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి/ రెడ్ క్రాస్ సొసైటి చైర్మెన్ డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులలో మానసిక ఒత్తిడి కారణంగా విద్యార్థులలో పరీక్షలంటే బయం, ఆందోళన పడే అవకాశం ఉందని విద్యార్థులకు వత్తిడి తగ్గించే సూచనలు సలహాలు మానసిక వైద్య నిపుణులచే అందించడం విద్యార్థులకు చాలా బాగా ఉపయోగ పడుతుందనీ, తెలిపారు. పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల శరీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యం చాల ముఖ్యమైనదని తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతు... ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరిక్షలకు సిద్ధమైతున్న విద్యార్థులకు సహజం గానే మానసిక ఒత్తిడి ఉండే అవకాశం ఉన్నందున విద్యార్థులలో మానసిక వొత్తిడి తగ్గించేందుకు మానసిక వైద్య నిపుణులచే విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని, రెడ్ క్రాస్ సొసైటి నాగర్ కర్నూల్ జిల్లా శాఖకు, పనితీరును అభినందించారు. ఈ కార్యమంలో పఠశాల ప్రదనోపాధ్యాయుడు కుర్మయ్య, ప్రోగ్రాం అధికారి డా. కృష్ణ మోహన్, జిల్లా రెడ్ క్రాస్ సెక్రెటరీ సి రమేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీదర్, జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి. కుమార్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటి సభ్యులు క్రిష్ణ రావు, సురేష్ బాబు, శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తారకరత్న మృతి టీడీపీకి తీరని లోటు



నవతెలంగాణ- కందనూలు

నందమూరి తారకరత్న మృతి నందమూరి కుటుంబానికి పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల బాలక్రిష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు యాదగిరి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ ముందుగల మెయిన్ రోడ్ లో తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా సినీ రంగములతో పాటు రాజకీయ రంగంలో రాణిస్తున్న తారకరత్న ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉన్న తారకరత్న చిన్న వయసులో మృతి చెందడం బాధాకరమన్నారు. బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో నిపులైన వైద్య బృందంచే చికిత్స పొందుతున్న 23 రోజులుగా ప్రాణాలతో పోరాడి చివరకు మహాశివరాత్రి రోజు చనిపోవడం, నందమూరి కుటుంబానికి పార్టీకి అభిమానులకు తీరని లోటు అన్నారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముందుకు వస్తారని బావ లోకేష్ బాబు వెంట నేను ఉన్నానంటూ వెంట నడుస్తాడు అనుకున్న తారకరత్న అడుగుల చప్పుడు ఆగిపోవడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలకృష్ణ తాడూరు మండల అధ్యక్షులు అనంతచారి, గబ్బి, రాజశేఖర్, నాగరాజు ,నందమూరి అభిమానులు బాలకృష్ణ ఫాన్స్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, బిందు, ప్రవీణ్, చంద్రశేఖర్ మోహన్ ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

హనుమద్విజయం పుస్తకావిష్కరణ

• జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-కందనూలు

ప్రముఖ ప్రాచీన సాహిత్య కృషీవలుడు చెన్నకృష్ణమరాజు రచించిన హనుద్విజయం గొరిట గ్రామ సాహితీ విజయమని జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు.కసిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాజి పేట మండలం గొరిట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రముఖ కవి మహమ్మద్ జహంగీర్ సంపాదకత్వంలో పునర్ముద్రించిన హనుద్విజయం నాటక కావ్యాన్ని కసిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభకు ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య సభాధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా హజరైన కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భక్తి గొప్పదా శక్తి గొప్పదా అనే ఇతివృత్తం తెలియజేసేదే ఈ పుస్తకమన్నారు. అద్భుతంగా చిత్రించారని చెన్నకృష్ణమరాజు 16 పుస్తకాలను రచించినట్లు పరిశోధనలో తెలిసిందని వాటనన్నిటిని పునర్ముద్రించాలన్నారు. ప్రముఖ కవి కర్నాటి రఘురాములు గౌడ్ హనుమద్విజయం పుస్తకాన్ని పరిచయం చేస్తూ వందేళ్లకిందట వచ్చిన నాటక పుస్తకాన్ని పునర్ముద్రించిన మహమ్మద్ జహంగీర్ అభినందనీయుడని కొనియాడారు. 150 పద్యాలు, దరువులతో యక్షగాన నాటకాన్ని రాసిన చెన్నమకృష్ణమరాజుని తెలిపారు. అనంతరం పాలెం డిగ్రీకళాశల ప్రిన్స్ పాల్ పెద్దేటిమల్లికార్జున్ మాట్లాడుతూ సాహిత్యమే సమాజహితమని భావించిన జహంగీర్ గొప్ప ఆదర్శవంతుడని ఈ పుస్తకం తేవడం అభినందనీయమన్నారు. అనంతరం వారిని ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందికొండ మోహన్.ఎదిరెపల్లి కాశన్న,కపిలవాయి అశోక్ బాబు ముచ్చర్ల దినకర్, జిల్లెళ్ళ కృష్ణారెడ్డి .బుచ్చారెడ్డి చెన్ రెడ్డి వెంకటేశ్వరరాజు ఇమామొద్దీన్ రామచెంద్రరాజు, నారాయణ కుటుంబ సభ్యులు, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలి

-సర్వసభ్య సమావేశం బహిష్కరించిన సర్పంచులు

నవ తెలంగాణ - బల్మూరు

గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం నుండి, సర్పంచులు నిరసన వ్యక్తం చేస్తూ బహిష్కరిస్తూ బయటకు వచ్చారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షులు బల్మూరు సర్పంచ్ శివ శంకర్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ళుగా గ్రామపంచాయతీలలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయి ఉన్నాయరు. గ్రామపంచాయతీలకు నిధులు సక్రమంగా రావడం లేదని, చేసిన పనులకు బిల్లులు అందడం లేదని, అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే మిగిలింది మాకు అప్పులే అంటూ విచారం వ్యక్తం చేశారు. నర్సాయ పల్లి సర్పంచ్ దేశ్యాయ నాయక్ మాట్లాడుతూ.. స్మశాన వాటికల సంబంధించిన బిల్లు 12 13 లక్షలు ఖర్చు చేయమని చెప్పి చివరికి మూడు నాలుగు లక్షలు సర్పంచ్ల పై పడే వధంగా చేశారని సిసి రోడ్లు నిర్మించి ఏళ్ళు గడుస్తున్న సమ్మె అధికారులు ఎంబీబీలు చేయక మరియు చేసిన ఎస్టీ అధికారులు తిప్పుకోవడం ఒక బిల్లుకు ఆరు ఎనిమిది నెలలు పడుతుంది నిత్యులు భరించలేకపోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతవరం సర్పంచ్ సహదేవు కొడనాగుల సర్పంచ్ రేవతి కొండారెడ్డి పల్సర్పంచ్ పుష్పలత ఆయా గ్రామాల సర్పంచులు ఉన్నారు.

తెలంగాణ ఆస్తులను కొల్లగొడుతున్న కేసీఆర్ కు శిక్ష తప్పదు

• కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగం జనార్దన్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలే శిక్ష వేస్తారని మాజీ మంత్రి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాగం జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ రాజ్యసభలో ఆమోదించిన సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఘనత ప్రజా ఉద్యమాల వల్ల వచ్చింది తప్ప కెసిఆర్ వల్ల ఒరిగిందేమీ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ టీడీపీల కాళ్ళ పట్టుకోవడం ఉప ఎన్నికల్లో గెలవడం ఫామ్ అవుతుందో నిద్రపోవడం తప్ప కేసీఆర్ చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర ఏర్పాటు సమయం లో రాష్ట్ర బడ్జెట్ మిగులులో ఉండగా ఇప్పుడు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టివేయబడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూములు మూడెకల భూమి రుణమాఫీ తో పాటు అనేక హామీలు ఇచ్చి వాటిని తుంగల తొక్కారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మరోసారి మోసం చేయడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నాడని ఆయన అన్నారు. 1969 లో తెలంగాణ తెలంగాణ ఉద్యమం కోసం పనిచేసే జైలుకు వెళ్లిన విషయమైన గుర్తు చేశారు. నాడు 349 మంది మలిదశ ఉద్యమంలో 1300 మంది వీరులు అమరులు అయితేనే రాష్ట్రం వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి సుష్మా స్వరాజ్ వంటి అగ్రనాయకులు తీసుకున్న కీలక నిర్ణయాల వల్ల తెలంగాణ వచ్చింది తప్ప కెసిఆర్ వల్ల రాలేదని ఆయన అన్నారు. అందుకే తెలంగాణ ఉద్యమం కోసం పనిచేసిన నిజమైన కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్,అర్థం రవి, తాడూరు జడ్పీటీసీ రోహిణి ,గోవర్ధన్ రెడ్డి, శశిధర్ రెడ్డి లక్ష్మయ్య పాండు, తదితరులు పాల్గొన్నారు.

రాజనీతి శాస్త్ర ఆధ్యాపకులకు ఆహ్వానం

• ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అమ్రాబాద్‌లో భోధన

- ఎం. మధన్ మోహన్,

• ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అమ్రాబాద్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అమ్రాబాద్ నందు రాజనీతి శాస్త్ర విభాగం (పొలిటికల్ సైన్స్) నందు బోధించుటకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఫిబ్రవరి 23 సాయంత్రం 4గంటలలోగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అమ్రాబాద్ నందు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎం. మధన్‌మోహన్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.రాజనీతి శాస్త్రం బోధించుటకు కనీస అర్హతగా పీజీలో 55 శాతం మార్కులు కలిగివుండాలన్నారు. ఎన్ఇటి, ఎస్ఇటి, పిహెచ్‌డితో పాటు అనుభవానికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

• వైద్య కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ కొమ్ము మధు



నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు వైద్య కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 18సంవత్సరాలు నిండిన వారికి విధిగా కంటి పరీక్షలు చెయ్యాలని వైద్య సిబ్బందిని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు వయోజనులందరినీ కంటి పరీక్షలు చేసుకొనుటకు అవగాహన కల్పించి వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణు, వైద్యాధికారి సురేష్, తెలకపల్లి ఎంపీటీసీ ఆర్ రమేష్, గ్రామ ఉపసర్పంచ్ కవిత చంద్రయ్య, కృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, తాళ్లపల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, కంటి వెలుగు సూపర్వైజర్ భీమ్ పాల్, ఏఎన్ఎం లు, అరుణ, రత్నమాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా మహిళ మృతి.

నవతెలంగాణ కందనూలు

ఆటో బోల్తా మహిళ మృతి చేందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని దేసిటిక్యాల గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన బాధితులు నాగర్ కర్నూల్ పట్టణానికి ఆటోలో ప్రయాణిస్తున్నారు. దేశిటిక్యాల గ్రామ శివారుకు వచ్చేసరికి రోడ్డుపై ఎద్దు అడ్డు రావడంతో దాన్ని తప్పించేందుకు బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. అతివేగం కారణంగా ఆటో మూడు పల్టీలు కొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న మారేడు పద్మ (38) అక్కడికక్కడే మృతిచెందగా మరో ఏడుగురికి తీవ్ర గాయాలు అయ్యానట్టు తెలిపారు. వారిని వెంటనే 108 సాయంతో నాగర్ కర్నూల్ జనరల్ ఆస్పత్రికి చేర్పి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని పోలీసులు పెర్కొన్నారు.

శ్రీనివాస్ గౌడ్ అకాల మృతి తీరనిలోటు..

ఊరుకొండ : నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం తీరని లోటని కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ యాదయ్య గౌడ్ అన్నారు. సోమవారం శ్రీనివాస్ గౌడ్ అర్ధాంతరంగా మృతి చెందడం పట్ల చింతిస్తూ వారి స్వగ్రామం కంసాన్ పల్లికి చేరుకొని వారి భౌతిక ఖాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ యాదయ్య గౌడ్, జిల్లా ట్రెజరర్ సీతారాం, గద్వాల్ కబడ్డీ అసోసియేషన్ జర్నల్ సెక్రెటరీ అబ్రహామ్, కురు మూర్తి గౌడ్, తెలంగాణ కబడ్డీ టెక్నికల్ బోర్డు మెంబర్ మ్యాకల శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట

మంగళవారం 21 ఫిబ్రవరి 2023

ప్రారంభించిన పారిశుద్ధ్య పనులు.

-నవ తెలంగాణ ఎఫెక్ట్

-స్పందించిన అధికారులు.

నవ తెలంగాణ- మరికల్

ఈనెల 19 న నవతెలంగాణ ప్రచురించిన మరికల్లో స్వ (చె)చ్ఛత అని ప్రచురించిన శీర్షికకు స్పందించిన మరికల్ పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. మరికల్ మండల కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడాన్ని నవ తెలంగాణ అధికారుల దృష్టికి వెళ్లేందుకు శీర్షికను ప్రచురించడం జరిగింది. దీనికి స్పందించిన గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, అధికారులు ,తక్షణమే పారిశుద్ధ్య పనులు ప్రారంభించి, చెత్తను



తొలగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. కాలనీవాసులు, చుట్టుపక్కల కుటుంబ సభ్యులు నవతెలంగాణ పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను వెలికి తీసి పరిష్కరించేందుకు నవతెలంగాణ పత్రిక ఎంతో కృషి చేస్తుందన్నారు.

ప్రజా వాణికి 67 పిర్యాదులు

నవతెలంగాణ - ధరూర్

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు , తాసిల్దారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 67 పిర్యాదులు సమర్పించారు. వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై 60 , ఆసరా పెన్షన్లు 4, ఇతర సమస్యలకు సంబంధించి 3 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గట్టు, ధరూర్, ఐజ ,మల్దకల్, ఆలంపూర్ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ , ఆర్ డి ఓ రాములు, ఏవో యాదగిరి , సుపరింటేన్డేంట్లు రాజు, మదన్ మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



రాజీవ్ స్వగృహ అంబార టౌన్ షిప్ ప్లాట్ల పనులు చేపట్టాలి

నవతెలంగణ- ధరూర్

జిల్లా లో ఉన్న రాజీవ్ స్వగృహ అంబార టౌన్ షిప్ ప్లాట్ల అభివృధి కొరకు పనులు చేపట్టాలని మున్సిపల్, ఎలక్ట్రిసిటీ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టర్ చాంబర్ లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో నది ఆగ్రహం రోడ్డు నందు గల రాజీవ్ స్వగృహ అంబర టౌన్ షిప్ అభివృధి పనులకు సంబంధించి డ్రైనేజి ,సీసీ డ్రైన్స్, ఎలక్ట్రిసిటీ, వీది లైట్ల కొరకు కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయుటకు సంబందిత అధికారులు అంచనా వివరాలు మరియు టెండర్ కల్పార్ చేయాలనీ ఆదేశించారు. లేఅవుట్ ప్రకారం రిజిస్ట్రేషన్ పనులు స్పీడప్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్, సెక్షన్ సుపరింతెన్డేంట్ రాజు, మున్సిపల్ కమీషనర్ నర్సిములు, ఇంజనీర్ సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

లిఫ్ట్ సమస్యలను పరిష్కరించండి



నవతెలంగాణ -ఉండవల్లి.

కృష్ణా నది తీర వెంబడి వెలసిన ఊట్కూరు లిఫ్టు ఇరిగేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. సోమవారం హైదరాబాదులోని ఎర్రమంజిల్ లోని ఇరిగేషన్ శాఖ అధికారి మురళి మర్యాదపూర్వకంగా ఊట్కూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పైన కాంట్రాక్టను తొలగించి కొత్త వ్యక్తి నియమించి పనులు కొనసాగించాలని వారు ఆదేశించారు. లింగన్నవాయి కూడా లిఫ్ట్ ఇరిగేషన్ కావాలని ఎస్టి స్మెంటు వేయించేందుకు ఉన్నత అధికారులు పంపించాలని వారు ఆదేశించారు. వీలైనంత త్వరగా ఉట్కూరు లిఫ్ట్ వన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.

మురుగునీరుగా మారిన భగీరథ నీళ్లు



నవతెలంగాణ - మరికల్

మండల పరిధిలోని 167 వ జాతీయ రహదారి పక్కల ఉన్న పెద్ద చెరువు నీళ్ల భగీరథ పైపులల్లో,గేట్ వాల్వ్ ఏర్పాటు చేసిన వాటిలో కి చేరుకుని మురుగా మారిగింది.ఈ మురుగు నీటిలో కప్పల, క్రిమి కీటకాలు, చనిపోయి దుర్వాసన వస్తుంది. నీరు నిలువుటద్దం అధికారుల నిర్లక్ష్యం.ఇలాంటి కలుషితమైన నీటిని తాగడం ద్వారా ప్రజలు వివిధ రకాల రోగాల బారినపడే అవకాశం ఉంది.ఇప్పటికైనా స్థానిక అధికారులు,ప్రజా ప్రతనిధులంతా స్పందించి చెరువు నీటిని కాలువల ద్వారా పెద్ద రోడ్డుం వరకు మళ్లించి మంచినీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి నర్సిరెడ్డి చౌరస్తా మీదుగా సోమవారం మహిళా సంఘాల వారికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్ పార్క్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ అభయాస్త పథకం అమలు చేయాలని 20 లక్షల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐకెపి సిబ్బందికి క్రమం తప్పకుండా రుణాలు ఇవ్వాలని ఏవోలకు నెలకు పదివేల రూపాయలు వేతనం చెల్లించాలని అన్నారు. పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య వక్తగా జయ ప్రసంగిస్తూ డ్వాక్రా మహిళలు తమ కష్టార్జితంతో వేల కోట్ల రూపాయలు పొదుపు చేసి బ్యాంకులలో జమ చేసి రుణాలు పొందుతున్నారని అన్నారు. ప్రతి నెల వారం లోపు 12 శాతం వడ్డీ చెల్లిస్తున్నారని అన్నారు మహిళలను కోటేశ్వరులు చేస్తానని నోటికాడ కూడును గుంజుకోవడం రాష్ట్ర ప్రభుత్వ దోపిడీ విధానాలలో భాగం అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం తిరిగి వడ్డీ డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరి చూపిస్తుందని అన్నారు అభయాసం పథకం కింద సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పథకం అమలు చేయకుండా వారి డబ్బు తిరిగి ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను దగా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం మహిళలను దగా చేస్తుందని అన్నారు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు వట్టి మూటలుగా మిగిలిందని అన్నారు. ఆమ్ ఆద్మీ ద్వారా సభ్యురాలు పిల్లల చదువులకు ఇచ్చే స్కాలర్షిప్లు సభ్యురాలు మరణిస్తే ఇవ్వాల్సిన ఆర్థిక సహాయం జీవనజ్యోతి ఎస్సీ ఎస్టీ మహిళలకు ఇచ్చే రాయితీ ఇన్సూరెన్స్ బిఆర్ఎస్ ప్రభుత్వం మొండి చేయి చూపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి కోశాధికారి మాధవి జిల్లా నాయకులు సావిత్రమ్మ సునీత మంజుల లలిత రాధిక అరుణ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మండల కార్యదర్శి బి నర్సింలు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడ వెంకట్రాములు అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ పివైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర కార్యదర్శి రాము రైతు సంఘం నాయకులు బాలకృష్ణ రాము ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఏ నరసింహ డి నరసింహ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశీనాథ్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా డివిజన్ కార్యదర్శి సలీం తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని మరియు పెండింగ్ వేతనాలు చెల్లించాలని దామరగిద్ద మండల కేంద్రం నుండి పేట కలెక్టర్ కార్యాలయం వరకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వివిధ గ్రామ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నారాయణపేట వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను సిఐటియు జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు జి. వెంకట్రామా రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 8500 వేతనం చెల్లిస్తున్నారని అది కూడా నెలనెలకు ఇవ్వడం లేదని ప్రస్తుత కాలంతో పాటు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ, ధనిక రాష్ట్రం అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాటల గారడిగా ప్రజలను ప్రలోభలకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోబార్ బిల్ కలెక్టర్లకు తదితరులకు ప్రత్యేక హెూదా కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కన్వీనర్ బలరాం మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర ప్రారంభించారని అందుకు మద్దతుగా సోమవారం దామరగిద్ద మండల కేంద్రం నుండి పేట కలెక్టరేట్ వరకు10 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులను కేంద్ర ప్రభుత్వం కట్టు బానిసత్వంలోకి నెట్టే 4 కార్మిక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను కట్టడి చేయాలని అన్నారు. దేశ సంపదలను బడ బాబులకు అప్పజెప్పే పాలకవర్గం మానుకోవాలని, చెమటోడ్చి పని చేస్తున్న శ్రామిక వర్గానికి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో తహసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రామా రెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ బలరాం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్, సిఐటియు దామరగిద్ద మండల నాయకులు జోషి, కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్'మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయన్నకు నివాళి



నవతెలంగాణ - ధరూర్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న ఆకస్మిక మరణం గూర్చి తెలుసుకున్న గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన నివాసనికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాదపడుతున్న సాయన్న చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. అనంతరం వారి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు గుత్తా సుకేందర్ రెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ- ఊట్కూర్

కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజ్వార్ గ్రామ సర్పంచ్ సావిత్రమ్మ ఎంపీటీసీ హనుమమ్మ అన్నారు సోమవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాలు వరకు ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు చేసుకోవాలని గ్రామస్తులకు వారు సూచించారు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశానికి సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నర్సింలు కంటి వెలుగు డాక్టర్ శ్రీరామ్ శ్రీలత వైద్యశాఖ ఏఎన్ఎం లక్ష్మి. అంబు భాయ్ వార్డ్ మెంబర్లు గోవర్ధన్ రెడ్డి రామాంజనేయులు నాగేంద్రమ్మ మల్లేష్ పంచాయత్ కార్యదర్శి మంజుల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే ఏవిఎన్ రెడ్డి లక్ష్యం

నవతెలంగాణ - మాగనూర్

ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏవిఎన్ రెడ్డిని బలపరిచిందని తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి నరసింహ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేరడగం ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాల పాటు ప్రభుత్వ లెక్చరర్ గా సేవలు అందించివిద్యారంగంపై సుదీర్ఘమైన అనుభవం కలిగిన ఏవిఎన్ రెడ్డిని గెలిపించడం వల్ల ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్య వ్యవస్థలో సమూల మార్పులు నాణ్యమైన విద్య కోసం, సామాజిక సేవకై అంకితమైన ఏవిఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కలిసి విన్నవించారు.

ఎస్పీకి ఫిర్యాదులు వెలువ

నవతెలంగాణ- ధరూర్



జోగులాంబ గద్వాల జిల్లాలోనిబాధితుల ఫిర్యాదు ఆనంతరం పోలీసు అధికారులు తీసుకుంటున్న చర్యలు, కేసు విచారణలో వాస్తవాలను, ఫిర్యాదుదారులకు వివరించడం తో పాటు వారికి సత్వర న్యాయం అందించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ కె. సృజన పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రివేన్స్ కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ..ఫిర్యాదులపై బాధితుల అనుమానాలను నివృత్తి చేస్తూ పారదర్శకతను పెంపొందించాలని సూచించారు. వాస్తవ పరిస్థితులకు పరిశీలించి..త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సమస్య గల కారణాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలపై వచ్చిన ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. సోమవారం నాడు వచ్చిన ఫిర్యాదులు. ప్లాట్ ఆక్రణకు సంబంధించి 01 ఫిర్యాదు. తమ ఇంటికి ఉన్న వాటర్ కనెక్షన్ల తొలగించారని -01 ఫిర్యాదు. భూ కబ్జా కు సంభందించి 01 ఫిర్యాదు. ఆన్లైన్ లో అగర్ బత్తి తయారీ మిషన్ తీసుకోవడంలో జరిగిన మోసం కు సంబంధించి 01 ఫిర్యాదు.. భర్త వేదింపులకు సంబందించి 01 ఫిర్యాదు.దేవాలయ భూమిని బ్యాంక్ లో తాకట్టు పెట్టి లోన్ లు పొందారని 01ఫిర్యాదు.ఇతర అంశాలకు సంబంధించి 03 పిర్యాదులు. రావడం జరిగిందని ఎస్పీ తెలిపారు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

పేట మండలంలోనీ జాజాపూర్ గ్రామంలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతిలో తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. 10వ తరగతికి చెందిన విద్యార్థులు కళ్యాణి కలెక్టర్ గా నందిని మండల విద్యాశాఖ అధికారిగా మనీషా ,ప్రధానోపాధ్యాయులుగా సంధ్యారాణి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగుందమ్మ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాలరాజు పాఠశాలను సందర్శించి విద్యార్థులుగా మారిన విద్యార్థులను అభినందించారు. జిల్లా పరీక్షల విభాగపు అధికారి సి.రాజేందర్ కుమార్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే. సత్యనారాయణ, మరియు ఉపాధ్యాయ బృందం మాధవి, కనకప్ప, శోభ రాణి ,భాను ప్రకాష్ ,విజయకుమార్, లక్ష్మణ్, మధుసూదన్ రావు ,శిరీష ,నిర్మల, సురేఖ మానిక్యప్ప, మరియు వెంకటేష్, కే. కురుమయ్య, అని విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ఏవిఎన్ రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ - మక్తల్

గత అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యల వల్ల ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ఏవిఎన్ రెడ్డిని గెలిపించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మక్తల్ మండల కేంద్రంలోని బాలుర ,బాలికల,ప్రభుత్వ ఉన్నత,కేజీబీవి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులను, జూనియర్ కళాశాలలో అధ్యాపకులను కలిసి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏవిఎన్ రెడ్డిని బలపరిచిందని తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల పాటు ప్రభుత్వ లెక్చరర్ గా సేవలు అందించి విద్యారంగంపై సుదీర్ఘమైన అనుభవం కలిగిన ఏవిఎన్ రెడ్డిని గెలిపించడం వల్ల ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్య వ్యవస్థలో సమూల మార్పులు నాణ్యమైన విద్య కోసం, సామాజిక సేవకై అంకితమైన ఏవిఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు వెంకట వరలక్ష్మి, దత్తురావ్,జిల్లా ఉపాధ్యక్షులు నాగర్జున,మండల ప్రధాన కార్యదర్శి రాకేష్,ఆంజనేయులు,ప్రహ్లాద్, శ్రీకాంత్,రాజేశ్వరి జైపాల్, రాజగోపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

నవ తెలంగాణ - ఊట్కూర్



ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కావలి సురేష్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని తిప్రాస్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి విడుదలైన 15.00 లక్షల తో సీసీ రోడ్డు పనులను వార్డ్ మెంబర్లతో కలిసి ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే చొరవతో గ్రామాన్ని నలుమూలల అభివృద్ధి పరుస్తామని ఆయన అన్నారు కార్యక్రమంలో భారాస యువజన అధ్యక్షులు గునుముక్ల రాజు, నాయకులు బాలప్ప, హన్మంతు, నర్సింహా,కిష్టమ్మ, సందకోటి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.